http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 22 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 80088 17828**


# ప్రతి నెలా తనిఖీ చేస్తా

- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన సీఎం
- పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని స్పష్టీకరణ



హైదరాబాద్

హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల - మిగతా3లో



## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్
- పాక్ ఉగ్రవాదానికి స్వస్తి పలకాల్సిందే
- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం
- మరోసారి స్పష్టం చేసిన భారత్



## రాజకీయ నాటకాలు వద్దు

- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి



- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించను
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దు


## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



## ఢిల్లీలో ఉద్రిక్తత

- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్



### మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా
- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జికి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్

## విద్యార్థుల వెంటే ప్రభుత్వం

- నీట్ పేపర్ లీక్ దోషులపై కఠిన చర్యలు
- ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం
- మంగళ్ మిలన్' పేరుతో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీ
- నీట్ పేపర్ లీక్ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రధాని సూచన






## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదు

- ఓటర్ల జాబితా సవరణ: ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇతర గుర్తింపు పత్రాలతో నమోదు చేసుకునేందుకు అవకాశం

# వచ్చే నెల నుంచి మళ్లీ ఉపాధి పనులు

- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం!
- ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు
- రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమం ఏర్పాటు



హైదరాబాద్

ఉపాధి హామీ పథకం జీ రాంజీలో భాగంగా వర్షాకాలంలో రెండు నెలలు పాటు పనులకు విరామం ఇచ్చారు. ఎందుకంటే వ్యవసాయ సీజన్‌లో కూలీలు అందుబాటులో ఉండేందుకు దీనిని నిలిపి వేయాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. అయితే ఈసారి ఎల్?నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనుంది. నిజానికి రాష్ట్రంలో వర్షాకాలం సీజన్ ఎప్పటిలాగే ఉంటే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జీరాంజీ పథకాన్ని నిలిపి వేయాల్సి ఉండేది. కానీ ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం సాగు విస్తీర్ణంలో 45 శాతమే రైతులు పంటలు వేయగలిగారు. అయితే వచ్చే అక్టోబర్ వరకు ఎల్?నినో పరిస్థితుల వల్ల వర్షాలు తగ్గుముఖం పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆ ప్రభావం యాసంగి మీద ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీరాంజీకి రెండు నెలల విరామం అమలు చేయటం కష్టమని అధికారులు గుర్తించారు. దీంతో 2026–27 ఆర్థిక సంవత్సరానికి - మిగతా3లో

# విద్యార్థుల వెంటే ప్రభుత్వం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటిసారిగా స్పందించారు. ఇది జాతీయ సమస్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఢిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో 'మంగళ్ మిలన్' పేరుతో జరిగిన ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సమావేశం అనంతరం ఎన్‌డీఏ నేతలకు, ఎంపీలకు ప్రధాని మోదీ చేసిన కీలక సూచనలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష పేపర్ లీక్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు), దేశ ఆర్థిక పురోగతి తదితర అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు.



**'నీట్ పేపర్ లీక్ జాతీయ సమస్య'**

నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారని కిరణ్ రిజిజు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల వెంటే నిలుస్తుందని, ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశమని ప్రధాని పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా, జాతీయ సమస్యగా భావించి పరిష్కరించాలని ప్రధాని సూచించారని చెప్పారు. పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ ఆదేశించినట్లు రిజిజు తెలిపారు. అవసరమైతే న్యాయ నిపుణులతో సంప్రదించి చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ పరిధిలో జరిగే పేపర్ లీక్ ఘటనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రధాని స్పష్టం చేసినట్లు వెల్లడించారు.

**'మనందరి బాధ్యత అదే**

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలని ప్రధాని మోదీ తెలిపినట్లు కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని, కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించినట్లు తెలిపారు. పిల్లలను రెచ్చగొట్టొద్దని, తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభమని అన్నారు. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టమని, వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నట్లు చెప్పారు. నీట్ పరీక్షలో అక్రమాలపై నివేదికలు అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకుందని, కిరణ్ రిజిజు తెలిపారు. ఈ వ్యవహారంలో 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా రీ-ఎగ్జామ్‌ను విజయవంతంగా నిర్వహించి వెంటనే ఫలితాలను సైతం వెల్లడించామన్నారు.

**'రైతుల ప్రయోజనాలే ముఖ్యం'**

ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఎంతో ఫలవంతంగా జరిగిందని కిరణ్ రిజిజు తెలిపారు. ఇటీవల దేశం సాధించిన విజయాలు, వివిధ దేశాలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై ప్రధాని, ఎంపీలకు వివరించారని చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకున్న ఎఫ్‌టీఏలపై మాట్లాడిన ప్రధాని, రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు రిజిజు వెల్లడించారు. ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకున్నా రైతుల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలే తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులను కూడా సమావేశంలో స్వాగతించినట్లు పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు అవకతవకలు, పరీక్ష రద్దు అనంతరం విద్యార్థుల ఆత్మహత్యల అంశాలపై ప్రధాని మోదీ మౌనంగా ఎందుకు ఉంటున్నారంటూ విపక్షాలు విమర్శిస్తూ వచ్చాయి. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని సీజేపీ నిరసనలు చేపట్టింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తోంది.

# 'మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. ఢిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.



**కాంగ్రెస్ నేతలతో జితేంద్ర సింగ్ చర్చ**

మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.

**విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారు!**

అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. ఢిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**అరెస్ట్ అయినవారి జాబితా కావాలి!**

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో, పోలీసులు అరెస్టు చేసి, ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన నిరసనకారుల జాబితాను విడుదల చేయాలని ఆప్? అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీ డీసీపీకి ఆయన ఓ లేఖ రాశారు. చాలా మందిపై ఎలాంటి ఎఫ్?ఐఆర్ నమోదు చేయకుండానే అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. అందువల్ల బాధితులకు న్యాయ సహాయం చేసేందుకు వీలుగా ఎఫ్ఐఆర్ జాబితాను, అరెస్టు చేసిన నిరసనకారుల వివరాలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి


ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ (ఆర్వీ) అధినేత చిరాగ్ పాశ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల ఆవేదనను గౌరవించాలని, వారి గొంతును బలప్రయోగంతో అణచివేయడాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని అన్నారు. విద్యార్థుల నిరసనలపై సానుకూలంగా స్పందించిన తొలి మంత్రి పాశ్వాన్ కావడం గమనార్హం. విద్యార్థి ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా వారితో సమావేశమై సమస్యలపై చర్చించారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. అయితే నిరసనలు హద్దులు దాటి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అధికారులు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అయినప్పటికీ అలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నీట్ సహా పోటీ పరీక్షల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు, సీజేపీ కార్యకర్తలు జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీ నిర్వహించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ విద్యార్థుల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రానికి సూచించారు.

# బ్రిటన్‌లో నూతన శకం




బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశపు మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) మంత్రిగా భారత మూలాలున్న కనిష్క నారాయణ్‌ను నియమిస్తున్నట్లు నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ ప్రకటించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థిక వ్యవస్థతో దాని అనుసంధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అనుభవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పులను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన కేబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీ ఉన్నారు. కనిష్క గతంలో కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో ఆన్ లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాలను పర్యవేక్షించిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయిలో ఏఐ మంత్రిగా నియమితులయ్యారు. బీహార్‌లో జన్మించిన కనిష్క నారాయణ్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన ఆయన, 2025లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక లీసా నాండీ, కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. మాంచెస్టర్‌లో జన్మించిన ఆమె తండ్రి దీపక్ నాండీ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాగా, తల్లి బ్రిటన్ జాతీయురాలు. లీసా 2010 నుంచి విగాన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ఢిల్లీలో ఉద్రిక్తత



నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.

చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం



సింధు జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలో ఇక కొనసాగే అవకాశం లేదని భారత్ తేల్చిచెప్పింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఇచ్చే మద్దతును నమ్మదగిన విధంగా, శాశ్వతంగా నిలిపివేసే వరకు ఈ ఒప్పందాన్ని నిలిపివేసి ఉంచుతామని స్పష్టం చేసింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం గురించి మళ్లీ ఆలోచించాలన్నా, లేదా పునఃసమీక్షించాలన్నా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఆపడమే ప్రాథమిక షరతు అని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాము బాధితులమంటూ ప్రపంచవ్యాప్తంగా సానుభూతి పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. ఇటీవలే కెనడా విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించినప్పుడు, ఈ అంశాన్ని లేవనెత్తాలని పాక్ పట్టుబట్టింది. అయితే ఏ దేశమూ పాక్ వాదనలను నమ్మడం లేదు. సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం, ఏదైనా వివాదం వస్తే దశల వారీగా పరిష్కరించుకోవాలి. మొదట రెండు ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగాలి. ఆ తర్వాత తటస్థ పరిశీలకులను (న్యూట్రల్ అబ్జర్వర్స్)ను సంప్రదించాలి. చివరి దశలో అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. కానీ పాకిస్థాన్ ఈ నిబంధనలను ఉల్లంఘించి, నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అందుకే ఈ న్యాయస్థానం తీర్పు, నిర్ణయాలు ఏవీ తమ నిర్ణయాన్ని మార్చలేవని భారత్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ పాక్ నవ్వులపాలు అవుతోంది. వాస్తవానికి పాక్? తన భూభాగంలోని జలవనరులపై డ్యామ్‌లు నిర్మించుకోవడానికి లేదా నీటిని నిల్వ చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ పాక్ ఆ పనులేవీ చేకుండా, సమస్యలన్నింటికీ భారతదేశమే కారణమని ప్రపంచానికి చెప్పాలని విఫలయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా, భారత్? పరిధిలోకి వచ్చే తూర్పు నదులపై చేపడుతున్న పనులపై కూడా అనవసర ఫిర్యాదులు చేస్తోంది.

**అప్పుడు పాకిస్థానే వద్దని కోరింది!**

ఇండస్ వాటర్ ట్రీటీని పునఃసమీక్షించాలని 2023లో భారత్ కోరినప్పటికీ పాకిస్థాన్? దానిని నిరాకరించింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం 1950ల నాటి ఇంజినీరింగ్ సాంకేతికతపై ఆధారపడి ఉంది. గత ఆరు దశాబ్దాల్లో భారత్ జనాభా, అభివృద్ధి అవసరాలు, స్వచ్ఛమైన ఇంధనాల (క్లీన్ ఎనర్జీ) అవసరాలు, తాగునీరు, సాగు నీటి డిమాండ్, వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతికి సమార్థ్యాలు పూర్తిగా మారిపోయాయి. ఈ వాస్తవాలను పాకిస్థాన్? ముందు ఉంచినప్పటికీ, వారు అప్పట్లో చర్చించడానికి నిరాకరించారు. పైగా అంతర్జాతీయ వేదికలపై సాంకేతికపరమైన సాకులు చూపుతూ భారత్ చేపట్టిన జల విద్యుత్? ప్రాజెక్టులను ఆలస్యం చేయడానికి పాక్? ప్రయత్నించింది.

**ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి గల కారణమేంటి?**

కశ్మీర్?లోని పహల్గాంలో హిందూ పర్యటకులే లక్ష్యంగా పాక్? ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పౌరులను ఘోరంగా చంపేశారు. దీనితో 2025 ఏప్రిల్? 23న జరిగిన క్యాబినెట్? కమిటీ ఆన్? సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. పరస్పర నమ్మకం, సద్భావన, శాంతియుత సహజీవనం ఉన్నప్పుడు ఈ ఒప్పందం సాధ్యమని, కానీ పాక్ ఉగ్రచర్యల వల్ల ఆ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంది. వాస్తవానికి ఈ ఒప్పందాన్ని భారత్? నిలిపివేసినప్పటికీ, మానవతా దృక్పథంతో వరదలు వచ్చినప్పుడు పాకిస్థాన్?కు? ముందస్తు సమాచారం అందిస్తోంది. గత వర్షాకాలంలో భారత్? ఏకంగా 23 సార్లు పాకిస్థాన్?కు వరద హెచ్చరికలు జారీ చేసింది.

**భారత్ చేపడుతున్న ప్రాజెక్టులు**

ప్రస్తుతం భారత్ తన పరిధిలోని సింధు జలాలను శాస్త్రీయంగా, గరిష్ఠంగా ఉపయోగించుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా చీనాబ్ బేసిన్‌లో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో ప్రధానమైనవి: సవాల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు (1856 మెగావాట్లు), పకాల్ దుల్ ప్రాజెక్టు (1000 మెగావాట్లు), రాట్లే ప్రాజెక్టు (850 మెగావాట్లు) , కిరు ప్రాజెక్టు (624 మెగావాట్లు), క్వార్ ప్రాజెక్టు (540 మెగావాట్లు) ఉన్నాయి. వీటితోపాటు సలాల్?, బాగ్లిహార్ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, డ్యామ్ భద్రతను, సామర్థ్యాన్ని పెంచనున్నారు.

# రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం
# మరింత పెరిగే అవకాశం



ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. మూడు రోజుల క్రితం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తూర్పు కోస్తా తీరానికి సమీపంలో సగటు సముద్ర మట్టానికి 5 నుంచి 7 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. సాధారణంగా వర్షాకాలంలో ఇవి ఏర్పడిన సమయంలో దగ్గరలోని ప్రాంతాల్లో మేఘాలు అధికంగా ఏర్పడతాయి. గత మూడు రోజుల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురిశాయి. మరి కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలో 12 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా వర్షం కురిసింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణలో గత రెండు రోజుల్లో విస్తారంగా వానలు కురిశాయి. దక్షిణ, మధ్య తెలంగాణలోని జిల్లాల్లో తేలికపాటి నుంచి సాధారణ వర్షపాతం 2 నుంచి 4 సెంటీమీటర్ల వరకు నమోదయ్యాయి. మేఘాలు ఇదే తరహాలో కొనసాగుతాయి.

ఇటీవల ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం ద్రోణిగా ఏర్పడింది. అది తెలంగాణ మీదుగా ఈశాన్య అరేబియా సముద్రం వైపుగా ప్రయాణిస్తోంది. ఈరోజు కూడా ద్రోణి కొనసాగుతోంది. ఇది రాష్ట్రం నుంచి కాస్త పక్కకు జరిగి మధ్యప్రదేశ్? మీదుగా కొనసాగుతోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం కనిపించే అవకాశం ఉంది. మధ్య తెలంగాణ, హైదరాబాద్ ప్రాంతంలో మేఘాలు కమ్ముకుంటాయి. అనేక చోట్ల తేలిక పాటి వర్షాలు, కొన్ని చోట్ల సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. బుధవారం నాటికి ఈ ద్రోణి ప్రభావం తగ్గుముఖం పడుతుంది. ఉత్తర తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మూడోరోజు నుంచి ద్రోణి ప్రభావం పూర్తిగా తగ్గిపోయి, క్లాడీనెస్? తగ్గుముఖం పడుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ ద్రోణి ఏర్పడక ముందు (జూన్? 1 నుంచి జులై 19) మనకు 33 శాతం లోటు ఉండేది. అయితే ఈ మూడు రోజులు కురిసిన వర్షాలతో ఈ లోటు 8 శాతం తగ్గింది. ప్రస్తుతం మనకు 25 శాతం లోటుంది. అయితే అనేక జిల్లాల్లో ఇంకా 55 శాతం లోటులో ఉన్న జిల్లాలు కూడా ఉన్నాయి. నైరుతి రుతుపవనాల సమయంలో ఇలాంటి ద్రోణులు ఏర్పడినప్పుడే వర్షాలు కురుస్తాయి. క్లాడీనెస్? ఏర్పడుతుంది. అక్కడక్కడ వర్షాలు కురుస్తాయి. ద్రోణి, అల్పపీడనం, వాయుగుండం ఏర్పడినప్పుడు కనీసం 3 రోజుల వరకు వానలు కురుస్తాయి. అయితే గతంలో ఇవి ఏర్పడిన సమయంలో ఇంకా ఎక్కువ సమయం వర్షాలు కురిశాయి. అయితే ఇప్పుడు మాత్రం కొన్ని జిల్లాలకే ఈ భారీ వర్షాలు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ వాతావరణ కేంద్రాల ప్రకారం ఎల్?నినో ప్రభావంతో రానున్న రెండు మూడు నెలల్లో దీని ప్రభావం పెరిగే అవకాశం ఉంది. ఐఎండీ మిడ్?టైం రివ్యూ మరో పదిరోజుల్లో పూర్తి కానుంది. దీనిలో భాగంగా ఓ నివేదిక వెల్లడించనున్నాం. ఈ నెలాఖరు నాటికి గత రెండు నెలలుగా లోటు వర్షపాతం ఎంత, రానున్న నెలల్లో పరిస్థితి ఏవిధంగా రూపాంతరం చెందుతుంది వంటి వివరాలు నివేదికలో పొందుపరుస్తాం.

# రోడ్డు ప్రమాదంలో మరణిస్తే
# రూ.2 లక్షలు, గాయాలకు రూ.50,000



తెలంగాణలో రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలు అత్యంత ఆందోళనకరంగా మారాయి. ప్రతి రోజూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు కారణమైన వారిని గుర్తించడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు, కేంద్ర ప్రభుత్వం 2022లో హిట్? అండ్? రన్? పరిహార పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మరణాలకు రూ.2 లక్షలు, గాయాలకు రూ.50,000 పరిహారం అందిస్తారు. ఈ నిధులు నేరుగా బాధితుల కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. అయితే, క్షేత్రస్థాయిలో ఈ పథకం సమర్థవంతంగా అమలు కావడం లేదు. ఫలితంగా రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

**ఇలా దరఖాస్తు చేసుకోవాలి**

రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులు తమ జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తు సమర్పించాలి. అప్లికేషన్?తోపాటు వ్యక్తిగత వివరాలు, ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం, గాయాల తీవ్రత, అలాగే ఎఫ్ఐఆర్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాల కాపీలను జత చేయాలి. మరణం సంభవించినట్లయితే, కుటుంబ సభ్యులు తమ బ్యాంక్ ఖాతా వివరాలు, మరణ ధృవీకరణ పత్రం, పోస్ట్‌మార్టం నివేదికను పోలీసు, రెవెన్యూ అధికారులకు సమర్పించాలి. గాయపడిన వారు కూడా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోలీసు నివేదిక అత్యంత కీలకం**

గుర్తుతెలియని వాహనాల వల్ల జరిగే 'హిట్ అండ్ రన్' ప్రమాదాలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తారు. వాహనాన్ని గుర్తించలేమని పోలీసులు నివేదిక సమర్పిస్తే, బాధితులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులవుతారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌తో పాటు సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రెవెన్యూ డివిజనల్ అధికారికి (=ఋూ) సమర్పిస్తారు. ఆర్‌డీవో దరఖాస్తును పరిశీలించి, తుది నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తారు. పోలీసు నివేదిక అందిన 15 రోజుల్లోనే కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఈ పథకంపై సరైన అవగాహన లేకపోవడం కారణంగా అనేక మంది ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

**ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిందే**

రోడ్డు ప్రమాదాలను కేవలం పోలీసుల తనిఖీలతోనే పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు. ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించాలి. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం, కేవలం ఒకరి కర్తవ్యమే కాదు. వాహనాన్ని పార్కింగ్? చేసే సమయంలో రిఫ్లెక్టర్‌లు, హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా ఉపయోగించాలి. అలసటగా అనిపిస్తే సురక్షిత స్థలంలోనే ఆగాలి. అలాగే వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలి.

**సురక్షిత ప్రయాణం కోసం జాగ్రత్తలు :**

రాత్రివేళల్లో హైబీమ్‌ను సరిగ్గా ఉపయోగించడం.

ముందున్న వాహనానికి తగినంత దూరంలో ప్రయాణం చేయాలి.

మద్యం తాగి వాహనాలు నడపరాదు.

రాత్రి వేళల్లో అతివేగంతో వాహనాలు నడపకూడదు.

సెల్?ఫోన్?, తోటి ప్రయాణికులతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు.

సీట్‌బెల్ట్ ధరించడం వంటి నియమాలు తప్పనిసరిగా పాటించాలి. మరమ్మతులకు గురైన వాహనాలను రోడ్లపైనే వదిలేయకుండా వెంటనే పక్కకు తొలగించాలి. ముఖ్యంగా హైవేలపై పార్కింగ్ విషయంలో అత్యంత జాగ్రత్త అవసరం.

# రాష్ట్రంలో 24.59 లక్షల ఖాతాలు ఫ్రీజ్ అయ్యే ఛాన్స్

బ్యాంకింగ్ వ్యవస్థలో మోసాలను అరికట్టడం, నకిలీ ఖాతాలను గుర్తించడం, మనీలాండరింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను నివారించడం కోసం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 'నో యువర్ కస్టమర్' (కేవైసీ) విధానాన్ని తప్పనిసరి చేసింది. ప్రతి ఖాతాదారుడి వ్యక్తిగత వివరాలు, చిరునామా, గుర్తింపు పత్రాలు ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రీ-కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఆర్బీఐ సూచనలు జారీ చేసింది.

**రీ-కేవైసీ చేయకపోతే ఏమవుతుందంటే?**

బ్యాంకు నుంచి కేవైసీ నవీకరణకు సంబంధించిన సమాచారం వచ్చినప్పటికీ ఖాతాదారులు స్పందించకపోతే వారి ఖాతాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉంటుంది. మొదట కొన్ని లావాదేవీలను పరిమితం చేసి, అవసరమైతే పూర్తిగా ఖాతాను ఫ్రీజ్ చేసే చర్యలు తీసుకోవచ్చు. ఫ్రీజ్ అయిన ఖాతా ద్వారా నగదు ఉపసంహరణలు, డబ్బు బదిలీలు, ఇతర బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయే అవకాశం ఉంది. అందుకే బ్యాంకు నుంచి వచ్చే కేవైసీ సందేశాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించడం మంచిది.

ఖాతాలో జరిగే లావాదేవీల స్వభావాన్ని బట్టి బ్యాంకులు ఖాతాలను మూడు రకాలుగా వర్గీకరించాలని ఆర్బీఐ సూచించింది. ఒక్కోసారి రూ.50 వేలకుపైగా తరచుగా లావాదేవీలు జరిగే ఖాతాలను 'హై రిస్క్'గా గుర్తిస్తారు. వీరి కేవైసీ వివరాలను ప్రతి రెండేళ్లకోసారి తప్పనిసరిగా నవీకరించాలి. లావాదేవీలు మోస్తరు స్థాయిలో ఉండే ఖాతాలను 'మీడియం రిస్క్'గా పరిగణించి ఎనిమిదేళ్లకోసారి కేవైసీ చేయాలి. చాలా అరుదుగా లావాదేవీలు జరిగే ఖాతాలను 'లో రిస్క్'గా గుర్తించి ప్రతి పదేళ్లకోసారి రీ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా ఖాతాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని ఆర్బీఐ భావిస్తోంది. తెలంగాణలో భారీ సంఖ్యలో పెండింగ్ కేవైసీ ఖాతాలు : తెలంగాణలో 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మొత్తం 24,59,248 బ్యాంకు ఖాతాలు రీ-కేవైసీ పూర్తి చేయలేదు. వీటిలో 2,88,122 ఖాతాల్లో ఎలాంటి లావాదేవీలు జరగడం లేదని అధికారులు గుర్తించారు. ఒక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులోనే దాదాపు 9.99 లక్షల ఖాతాలు, మరో పెద్ద బ్యాంకులో 4.13 లక్షల ఖాతాలు రీ-కేవైసీ కోసం పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ గణాంకాలు ఖాతాదారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. కేవైసీ తాజా సమాచారం అడిగినా ఇవ్వని వారి ఖాతాల ఫ్రీజింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఎప్పటికప్పుడు రీ-కేవైసీ, అవసరమైతే ఖాతాల ఫ్రీజింగ్ ప్రక్రియను సమీక్షిస్తున్నట్లు తెలిపింది.

**ఖాతాదారులు చేయాల్సిందేమిటంటే?**

ఖాతాదారులు తమ ఆధార్, పాన్, చిరునామా రుజువు, ఫోటో వంటి అవసరమైన పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించాలి. బ్యాంకు నుంచి కేవైసీకి సంబంధించిన ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సమీప శాఖను సంప్రదించడం మంచిది. ప్రస్తుతం అనేక బ్యాంకులు మొబైల్ యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వీడియో కేవైసీ వంటి సౌకర్యాల ద్వారా కూడా రీ-కేవైసీని పూర్తి చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్ విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేవైసీ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ మాత్రమే కాదు, ఖాతాదారుల భద్రతకు కూడా కీలకమైన అంశం. సరైన సమయంలో రీ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా ఖాతా ఫ్రీజ్ వంటి ఇబ్బందులను నివారించవచ్చు. బ్యాంకు నుంచి వచ్చే సూచనలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించడం ద్వారా లావాదేవీలు అంతరాయం లేకుండా కొనసాగించడంతో పాటు ఆర్థిక భద్రతను కూడా కాపాడుకోవచ్చు.

## ప్రతి నెలా తనిఖీ చేస్తా

-మొదటిపేజీ తరువాయి

పురోగతిపై ఆరా తీశారు. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రతి ప్రాజెక్టు పనుల పురోగతిపై నెలవారీగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పనులను ప్రతీనెలా తనిఖీ చేస్తానని, నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని సీఎం స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించిన వారిని సస్పెండ్ చేసేందుకు సైతం వెనకాడబోనని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుల కింద భూముల కోల్పోయిన రైతులకు వచ్చే వారంలోగా ప్లాట్లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

**భూ సేకరణ పూర్తి చేయాలి**

మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## రాజకీయ నాటకాలు వద్దు

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## వచ్చే నెల నుంచి మళ్లీ 'ఉపాధి' పనులు

-మొదటిపేజీ తరువాయి

జీ రాంజీలో 2 నెలల విరామం సాధ్యం కాదని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని భావిస్తోంది.

**రాష్ట్రవ్యాప్తంగా జలసిరి కార్యక్రమం**

ఇదిలా ఉండగా ఎల్?నినోను ఎదుర్కొనేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం సిద్ధం అవుతోంది. దీంట్లో భాగంగా జల సంరక్షణ పనులు పెద్దఎత్తున చేపట్టాలని అనుకుంటుంది. దీంతో జీరాంజీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జలసిరి కార్యక్రమాన్ని చేపడుతోంది. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ జలసిరి నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు.

**నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు**

ఎల్‌నినో కారణంగా సంభవిస్తున్న పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. జీరాంజీ పథకం కింద నీటిసంరక్షణ, భూగర్భజలాల పెంపు, కరవు నివారణ, గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించనున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంట్లో భాగంగా మొత్తం 9.60 లక్షల ఇంకుడు గుంతలు, 5,000 బోర్?వెల్? రీఛార్జి నిర్మాణాలు, 5,000 ఊట కుంటల నిర్మాణాలు జరపనున్నారు. 25,000 సేద్యపు కుంటలను ఇప్పటికే మహిళా రైతుల కోసం మంజూరు చేశారు. దరఖాస్తులు వస్తే వాటిని కూడా మంజూరు చేయనున్నారు.

**అక్టోబర్ వరకు 4.5 కోట్ల పని దినాలు**

జీరాంజీ పథకం జులై 1న ప్రారంభమైంది. కాగా తొలి దశలో భాగంగా అక్టోబరు వరకు 4.5 కోట్ల పనిదినాలను సృష్టించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం ఈ పథకం కింద రోజుకు సుమారు 2.5 లక్షల మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలసిరి కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో నీటి సంరక్షణ పనులను పెద్దఎత్తున చేపట్టనున్నారు. రోజూ 5 లక్షల పనిదినాల ద్వారా ఉపాధి కల్పించేందుకు నిర్దేశించారు.

## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం
## ఆధార్ తప్పనిసరి కాదు




తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫామ్‌లు నింపడానికి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అయితే, దరఖాస్తు ఫారాలు నింపే సమయంలో ఆధార్ వివరాలు సమర్పించడం తప్పనిసరి అని కొందరు భావిస్తుండటంతో సీఈవో ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఆధార్ కార్డు లేని కారణంగా ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ఆధార్ కార్డు అందుబాటులో లేని అర్హులైన పౌరులు, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు లేదా కొత్తగా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఓటరు జాబితాలో తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని కోరారు.

ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా, సుదర్శన్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎన్నికల అధికారులతో (డీఈఓలు) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వారాంతం నాటికి జిల్లాల్లో ఓటర్ల గణన ప్రక్రియ కనీసం 90 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన ఓటర్లను బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) తిరిగి భౌతిక పత్రాలు కోరకూడదని, అలాగే ఆధార్ కార్డుల కోసం ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తుల సమర్పణలో ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# సంపాదకీయం

## ప్రైవేట్ వర్శిటీలపై తలంటిన సుప్రీం

పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రైవేట్ యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు.. వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు/ వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏమిటి..? ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశించింది. ప్రైవేట్ యూనివర్సిటీలు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్–సి)లను నియమించింది. అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవకాశం కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ యూనివర్సిటీని సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశించిన 9 అంశాలపై ఈ కమిటీ తనిఖీలు చేపడుతోంది.ప్రైవేట్ యూనివర్సిటీలకు సంబంధించి 9 అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు వివరణ కోరిన అంశాలు? అసలు యూనివర్సిటీ ఎందుకు ఏర్పాటు చేశారు. దాని ఏర్పాటుకు కారణాలు, ఉద్దేశాలు ఏమిటి? యూనివర్సిటీ ఏర్పాటుకు ముందు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారా? స్థాపనకు ముందు ఏమైనా విధానపరమైన పరిశీలన (పాలసీ కన్సిడరేషన్) చేశారా? లేదా? యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా భూ కేటాయింపు చేసిందా? యూనివర్సిటీకి కల్పించిన ఇతర ప్రయోజనాలు.. అందుకు విధించిన నిబంధనలు, షరతులు ఏమిటి? యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న సొసైటీ, సంస్థ, వ్యక్తి ధ్యేయం ఏమిటి?. యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలో ఉన్న సభ్యులు ఎవరు? ఆ సభ్యులను ఎలా ఎంపిక చేశారు. యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న వ్యక్తి, మేనేజ్‌మెంట్ కమిటీలో సభ్యుల సమగ్ర వివరాలు. విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి ఏ విధానం అవలంభిస్తున్నారు. ఎంట్రన్స్‌కు సంబంధించిన ప్రమాణాలు, నిబంధనలు, ఆ నిబంధనలు చట్టానికి అనుగుణంగా ఉన్నాయా? లేదా?.. ఎంట్రన్స్‌కు సంబంధించిన విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించిందా? ధ్రువీకరించిందా?బోధనా సిబ్బందిని (అకడమిక్ స్టాఫ్) యూనివర్సిటీ ఎలా నియమించింది. వారి ఎంపికను ఏ కమిటీ చేపట్టింది. సిబ్బంది నియామకం యూజీసీ నిబంధనలకు లోబడే చేపట్టారా? ఆ నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించిందా..?రాష్ట్రంలో ఇతర విద్యా సంస్థలు, యూనివర్సిటీలకు విధించిన నిబంధనలు, షరతులను ఈ యూనివర్సిటీలు కచ్చితంగా పాటిస్తున్నాయని నిర్ధరించడానికి ప్రభుత్వం తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసిందా? చేస్తే ఆ బృందం తనిఖీలు (ఇన్‌స్పెక్షన్లు) నిర్వహిస్తుందా? తరచూ తనిఖీలు చేస్తున్నాందా? నిబంధనల అమలును తనిఖీ బృందం పర్యవేక్షిస్తుందా? ఏవైనా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారా? నిబంధనలు ఉల్లంఘిస్తే ఏమైనా చర్యలు తీసుకున్నారా? ప్రభుత్వం తరపు నుంచి ఏవైనా మినహాయింపులు ఇచ్చారా?'లాభాపేక్ష లేని, నష్టం లేని' (నో ప్రాఫిట్, నో లాస్) ప్రాతిపదికన పని చేస్తున్నామని ప్రకటించుకున్న యూనివర్సిటీలు నిజంగా అలానే పని చేస్తున్నాయా? ప్రభుత్వం దానిని ఏ అధికారంతో అనుమతించింది. యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులకు చెల్లించే వేతనాలు, ఇతర ఖర్చులు, సంపాదించిన ఆస్తులతో సహా ఇతర అంశాలకు యూనివర్సిటీల నిధులు మళ్లించలేదని ఎలా నిర్ధారించారు? ఆయా యూనివర్సిటీల ఖాతాలను ఖాతాలను ఆడిట్ చేశారా? నిధుల మళ్లింపుపై ఏవైనా పరిశీలన చేశారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వ్యక్తి, ఆయన కుటుంబ సభ్యులకు చేసిన చెల్లింపులను నిశితంగా పరిశీలించారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులు సంపాదించిన ఆస్తులను పరిశీలించారా? ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారా? గుర్తిస్తే తీసుకున్న చర్యలు ఏమిటి?విద్యార్థులతో పాటు బోధనా సిబ్బంది ఫిర్యాదుల పరిష్కారానికి ఏదైనా వ్యవస్థ సదరు యూనివర్సిటీలో ఉందా? ఉంటే అవి పని చేస్తున్నాయా? ఫిర్యాదుల పరిష్కార కమిటీల కూర్పు ఎలా ఉంది. అప్పీలేట్ చేసుకునే అవకాశం ఉందా? ఇప్పటి వకు ఏవైనా ఫిర్యాదులు అందాయా? అందితే వాటిని పరిష్కరించారా.? యూనివర్సిటీలు చట్టప్రకారం నిర్దేశించిన కనీస వేతనాలను అకడమిక్ స్టాఫ్‌కు చెల్లిస్తున్నాయా? యూజీసీ నిబంధనల అమలును ధ్రువీకరించారా? సిబ్బంది వేతనాల రికార్డులను పరిశీలించారా? ఈ క్రమంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన గుర్తించారా? అలా గుర్తిస్తే ఏమైనా చర్య తీసుకున్నారా?సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనిఖీ బృందం రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఆయా అంశాలను తనిఖీ చేసి ఆ వివరాలతో సమగ్ర అఫిడవిట్ రూపొందిస్తోంది. ఆ అఫిడవిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. అఫిడవిట్ సమర్పణ అనంతరం సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టనుంది. అలాగే తనిఖీ బృందం ఈ 9 అంశాలతో పాటు సంబంధిత ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక రూపొందించనుంది.

# నిరసన స్వరాలు వింటారా?

పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజైన సోమవారం ఢిల్లీ ఆకాశంలో నిరసన మబ్బులు దట్టంగా అలుముకున్నాయి. రాజవీధులన్నీ వేలాది యువగళాలతో హోరెత్తాయి. పన్నెండేళ్ల బాలిక మొదలుకొని అనేకమంది యువతీయువకులు పోలీసుల లాఠీచార్జిలో గాయపడి నెత్తురోడుతున్న, విలపిస్తూ నిలదీస్తున్న దృశ్యాలు చానెళ్లలో వీక్షించటం చాలామందికి కష్టంగా తోచింది. ఈ దశాబ్ద కాలంలో దేశ రాజధాని ఎన్నడూ చూడని దృశ్యాలివి. నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై గత నెల జూన్ 6 నుంచి కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) చేస్తున్న ఆందోళననూ, మూడు వారాలుగా కొనసాగుతున్న నిరశనలనూ మౌనంగా వీక్షిస్తూ ఉండిపోయిన ప్రభుత్వానికి సోమవారం నాటి 'చలో సంసద్' కళ్లు తెరిపించి ఉండాలి. అందుకే కావొచ్చు... కేంద్ర ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా ఉద్యమ కార్యకర్తలను చర్చలకు పిలిచారు. అక్కడేమైంది, చివరకు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుందన్న సంగతలా ఉంచితే ముందు వినడం పాలకులు చేయాల్సిన పని.

పదిహేనేళ్ల క్రితం అన్నా హజారే నిరశన మొదలెట్టినప్పుడు ఆనాటి యూపీఏ ప్రభుత్వం మొదట్లో పట్టించుకోకున్నా, ఆ తర్వాత కేంద్ర మంత్రులతో ప్రతినిధి బృందాన్ని పంపింది. దాన్ని సంపూర్ణంగా సమర్థించి, క్రియాశీలంగా పాల్గొని దేశవ్యాప్తంగా ఆ ఉద్యమానికి ఊపూ ఉత్సాహాన్నీ తీసుకొచ్చింది బీజేపీయే. అందుమూలంగా ఇతోధికంగా లాభపడింది కూడా. కానీ అదే పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఇప్పుడు నిర్లిప్తంగా ఉండి పోవటం, సమస్యను ఇంత సంక్లిష్టం చేసుకోవటం దిగ్భ్రాంతికరం. ఈ ఆందోళనలో గాయపడిన వారిలో వందమంది వరకూ రాంమనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్సకు చేరగా వారిలో తలలు పగిలినవారూ, కాళ్లూ చేతులూ విరిగినవారూ అనేకులున్నారని జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. అటు 118 మంది పోలీసులు గాయాలతో ఆస్పత్రుల్లో చేరారని ఢిల్లీ పోలీసులు ప్రకటించారు.

పాలకులుగా ఎవరుండాలో ఎన్నికలు చెబితే... వారి పాలన ఎలావుందో నిరసనలు చెబుతాయి. అసమ్మతి అనేది దేశభక్తికి అత్యున్నత రూపం అంటాడు అమెరికా రాజనీతి శాస్త్ర ఆచార్యుడు హోవార్డ్ జిన్. ప్రజాస్వామ్యంలో విభేదించేందుకూ, అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకూ చోటివ్వడం ప్రభుత్వాల బాధ్యత. ఆ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి



తీసుకురావటం విపక్షాల బాధ్యత కూడా. కానీ విషాదమేమంటే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఈ కర్తవ్య నిర్వహణలో విఫలమైంది. జూన్ 17న రాజస్థాన్‌లోని కోటలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒకరోజు ధర్నా చేయటం మినహా చేసిందేమీ లేదు. అన్నా హజారే ఉద్యమ సమయంలో జరిగిందేమిటో గుర్తున్నా తాను చేయాల్సిందేమిటో ఆ పార్టీకి తెలిసేది. ఆ సంగతి ఆలస్యంగా గ్రహించి మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ నివాసం సమీపంలో రాహుల్, ప్రియాంక, ఇతర కాంగ్రెస్ ఎంపీలు ధర్నా చేశారు.

ఈ ఉద్యమానికి చెప్పుకోదగ్గ నాయకులంటూ ఎవరూ లేకపోవడం గమనించదగ్గది. నిరశనలో ఉన్న సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టుచేసి ఆస్పత్రిలో చేర్చారు. సీజేపీ నాయకుడు అభిజీత్ దీప్కేను ప్రదర్శన ప్రారంభంలోనే పోలీసులు అరెస్టు చేశారని వార్తలొచ్చాయి. కానీ దాదాపు 50,000 మంది వరకూ ఉన్న ఆందోళనకారులు గుంపులుగా విడిపోయి పార్లమెంటువైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయటం, చాలావరకూ సఫలీకృతం కావటం చిన్న విషయం కాదు. పటేల్ చౌక్, జన్‌పథ్ గేటు మెట్రో స్టేషన్‌ల వద్ద, అశోకా రోడ్, కన్నాట్‌ప్లేస్ సర్కిల్ వద్ద బైఠాయింపులు, మరో అయిదుచోట్ల వారిపై బాష్ప వాయు గోళాలు ప్రయోగించటం సమస్య తీవ్రతను వెల్లడిస్తుంది.

హింసకూ, దౌర్జన్యానికీ దిగినవారిని నియంత్రించటాన్ని ఎవరూ ప్రశ్నించరు. కానీ ఒక్కరిని చేసి ఏడెనమండుగురు పోలీసులు లాఠీలతో మోదటం, ఆడపిల్లలని కూడా చూడకుండా హింసించటం సబబేనా? 'మీ ఇంట్లో పిల్లలు లేరా? ఇంత దారుణంగా కొడతారా?' అని ఒక బాలిక ప్రశ్నించటం, తన దుస్తులు చించారని మరొకామె ఆరోపించటం ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచదు. పరీక్షపత్రాలు లీకవటం, కష్టపడి చదివేవారు దగాపడటం తొలిసారి కాదు. ఏళ్లతరబడి ఇలా జరగటంవల్లే పరిస్థితి ఇంతవరకూ వచ్చింది. ఇకనైనా విద్యార్థుల అభీష్టాన్ని వినటం, సానుకూలంగా స్పందించటం ప్రభుత్వ బాధ్యత. లేకుంటే సమస్య మరింత జటిలమవుతుంది.

# సాగు నీళ్లివ్వండి కన్నీళ్లు తుడవండి

'సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సహచరులు గోదావరి నదిలో అస్సలు నీళ్లే లేవని ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పారు. కానీ, ఎప్పుడైతే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్వయంగా వెళ్లి నీళ్లు ఉన్నాయని చూపించారో.. వెంటనే మాట మార్చి ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బాగుచేసి, ఆ నీళ్లు గనుక పొలాలకు తెస్తే..ఎక్కడ మళ్లీ కేసీఆర్‌కు మంచి పేరొస్తుందోననే కదా మీ అసలు బాధ?'

సాధారణంగా సగం పాలనాకాలం పూర్తయ్యేసరికి ఏ ముఖ్యమంత్రికైనా రాష్ట్రంలోని ప్రాజెక్టులు, నీటి లభ్యత, వ్యవసాయంపై కనీస అవగాహన వస్తుంది. కానీ.. మన రేవంత్‌రెడ్డికి మాత్రం కాళేశ్వరం, మేడిగడ్డ, కన్నెపల్లి పంప్‌హౌస్‌ల గురించి ఇప్పటికీ ఏం తెలియకపోవడం ఈ రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం. ఒక రాష్ట్రానికి సీఎంగా ఉన్న వ్యక్తి అజ్ఞానాన్ని చూసి ఇవాళ మేధావులు, సామాన్యులే కాదు.. చివరకు ఆయన పక్కన ఉండే మంత్రులు సైతం జాలితో తలదించుకుంటున్నారు. మొన్నటికి మొన్న ప్రెస్‌మీట్‌లో సీఎం మాట్లాడుతూ..మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి మోటర్లు ఎలా ఆన్ చేస్తారు? అంటూ ఒక విచిత్రమైన మేధావితనాన్ని ప్రదర్శించారు. ముఖ్యమంత్రికి ప్రాజెక్టుల ఇంజినీరింగ్ గురించి కనీస అవగాహన లేకుండా అజ్ఞానంతో మాట్లాడుతున్నారని పక్కనే ఉన్న సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి వెంటనే అర్థమైపోయింది. దీంతో ఆయన కంగారుగా మైక్ తీసుకొని.. 'గేట్లు మూయకుండా కూడా నదిలో ప్రవహించే నీళ్లను లిఫ్ట్ చేయొచ్చు' అని సీఎం అజ్ఞానాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. సీఎం స్థానంలో ఉన్న ఒక వ్యక్తి ఇంతటి అజ్ఞానంతో మాట్లాడటం ఎంతవరకు సమంజసమో రాష్ట్ర ప్రజానీకమే ఆలోచించాలి.ఝఎవం ఢ =అజవతీం ఒకవైపు ఎండలు మండిపోతున్నాయి, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. 'మేడిగడ్డ రిపేరు విషయం తర్వాత... ముందుగా కన్నెపల్లి మోటార్లు నడపండి.. రైతుల పొలాల్లో నీళ్లు పారించి మమ్మల్ని కాపాడండి' అని రైతులు, బీఆర్ఎస్ నాయకులు అడిగితే.. ముఖ్యమంత్రి నోటి నుంచి వచ్చే సమాధానం విని తెలంగాణ సమాజం అంతా షాక్‌కు గురైంది. 'బీఆర్ఎస్ నాయకులను కోసి, ఆ రక్తం పొలాల మీద చల్లితే పంట పండుతది' అంటారా? ఒక రాష్ట్ర సీఎం మాట్లాడే భాషేనా ఇది? రైతులు సాగునీరు అడుగుతుంటే..రేవంత్ మాత్రం రక్తం భాష, కక్షల భాష మాట్లాడుతున్నారు.

గడిచిన రెండున్నరేండ్లుగా రేవంత్ నోట ప్రజా సంక్షేమం మాటలు సరిగా వినబడలేదు. ఎప్పుడుచూసినా సమాజాన్ని కలుషితం చేసే అరాచక పదజాలమే వినబడుతున్నది. లాగుల తొండలు ఇడుస్తా.. పండబెట్టి తొక్కుతా! పేగులు తీసి మెడలో వేసుకుంటా..బీఆర్ఎస్ నేతల రక్తం పొలాలకు పారిస్తా!



బీఆర్ఎస్ గద్దెలు కూల్చేయిస్తా.. మీ కనుగుడ్లు పీకి గోటీలాడుతా! మీకు బెల్ట్ ట్రీట్‌మెంట్ ఇస్తా! అని కూడా అంటడు. ఇదా ఒక ముఖ్యమంత్రి మాట్లాడే నైతిక భాష? ప్రజలకు, రైతులకు ఏ ఒక్క మంచి పనీ చేయలేదు గనుకనే ఇవాళ ప్రభుత్వంపై రాష్ట్రం అంతటా అన్నివర్గాల్లో వ్యతిరేకత బాగా పెరిగింది.

అది తట్టుకోలేకనే సీఎం ఫ్రస్టేషన్‌తో ప్రతిపక్షాలపై బూతులు మాట్లాడుతున్నారు, అధికారులను బెదిరిస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. రేవంత్ పాలనలో తెలంగాణలో నేరాలు పెరిగిపోయాయి. నాడు కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంతోపాటుగా, తెలంగాణ పల్లెలు... నేడు గంజాయి, హత్యలు, దందాలకు కేరాఫ్‌గా మారాయి. రైతులకు నీళ్లివ్వడం చేతకాదు, యూరియా ఇవ్వడం చేతకాదు. ఈ అరాచక, పాలనను సామాన్యులు, ప్రభుత్వ అధికారులు కూడా భరించలేకపోతున్నారు.ూశీశ్రీఱఅఎం

'బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో 48 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించింది కేసీఆర్ కదా? మరి రేవంత్ రెండున్నరేండ్ల పాలనలో కనీసం ఒక్క ఎకరానికైనా కొత్తగా నీళ్లు ఇచ్చారా? 'గురుదక్షిణ కింద ఆంధ్రప్రదేశ్‌కు మన తెలంగాణ నీళ్లను అప్పనంగా వదిలేస్తున్నది ఇదే రేవంత్‌రెడ్డి కాదా?' 'మన నీళ్లను ఎందుకు వదిలేస్తున్నారు? సీఎంని ఇక్కడ నిలదీసేవాళ్లు, అడిగేవాళ్లు ఎవరూ లేరనుకున్నారా? ఎంతకాలం ఈ తప్పుడు ప్రచారాలు, దొంగ డ్రామాలు ఆడుతారు? ఇంకెంతకాలం రైతులను మాయచేస్తారు? తమ స్వార్థ రాజకీయాల కోసం ఇంకెంతకాలం రైతులను తప్పుదోవ పట్టిస్తారు? మొన్నటిదాకా రిటైర్డ్ ఇంజినీర్లను గొప్ప నిపుణులంటూ సీఎం ఆకాశానికెత్తారు.

కానీ, ఎప్పుడైతే అదే నిపుణులు కాళేశ్వరం నుంచి నీళ్లు వదలాలని సూచించారో.. వెంటనే మాట మార్చి వారిని జైల్లో పెడతానని బెదిరిస్తున్నారు. నిజాలు మాట్లాడినందుకు వారు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని ఆరోపణలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తెలంగాణ రాకముందు.. ఉమ్మడి రాష్ట్రంలో పదేండ్ల కాంగ్రెస్ పాలనలో కేవలం 6 లక్షల 64 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారనే వాస్తవాన్ని మర్చిపోయారా? అదే బీఆర్ఎస్ పాలనలో.. ఏకంగా 48 లక్షల 74 వేల ఎకరాలకు రికార్డు స్థాయిలో సాగునీరు అందించామనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి కన్నెపల్లి, దేవాదుల మోటర్లను వెంటనే ఆన్ చేసి, యుద్ధప్రాతిపదికన నీళ్లను విడుదల చేయాలి. రైతులను కరువు బారి నుంచి తక్షణమే కాపాడాలి. లేనిపక్షంలో బాధ్యత గల ప్రతిపక్షంగా.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరినీ ఏకం చేస్తాం, కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తాం. మిమ్మల్ని ప్రజల ఎదుట దోషిగా నిలబెడతాం.. అన్నదాతల కడుపు మంట, ప్రజల ఆగ్రహం ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయం!

# ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్‌తో గేదె మృతి..

**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్/గండీడ్:**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం మన్సూర్‌పల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్ తగిలి గేదె మృతి చెందిన ఘటన స్థానికంగా రైతుకు నష్టం కలిగింది గ్రామానికి చెందిన రైతు మేత కోసం వదిలిన గేదె ట్రాన్స్‌ఫార్మర్ సమీపానికి వెళ్లగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. గేదె మృతి చెందడంతో రైతుకు సుమారు .50 వేల రూ ఆర్థిక నష్టం జరిగింది తెలిసింది. జీవనాధారంగా ఉన్న పాడి గేదె మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తగిన భద్రతా చర్యలు లేకపోవడం, రక్షణ కంచె ఏర్పాటు చేయకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రైతు ఆరోపించాడు.

ఈ ఘటనపై ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు తగిన నష్టపరిహారం అందించాలని రైతు విజ్ఞప్తి చేశాడు. ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేసి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.



# మూడో రోజు ఆంజనేయస్వామి కి భక్తిశ్రద్ధలతో యజ్ఞాలు

**ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక హోమాలు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళాశాసనాలతో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం మూడో రోజు కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగాయి. మూడవ రోజు ఆంజనేయ స్వామి యజ్ఞంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు ప్రపంచ శాంతి, దేశాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమాజ శ్రేయస్సు, లోకక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక హోమాలు, వేదపారాయణాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కల్వకుర్తి పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై యాగంలో పాల్గొని స్వామీజీ ఆశీర్వాదాలు పొందారు. యాగశాల ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు యాగాలు, పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులందరికీ ఉచిత భోజన ప్రసాదం ఏర్పాటు చేసినట్లు వెల్లడిస్తూ, కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాయాగాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, స్వామీజీ స్వరూప నంద, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరు రమేష్ బాబు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ, రామస్వామి, శ్రీధర్, మనోహర్, వివిధ పార్టీల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్ లో స్వర్ణ పథకం సాధించడం అభినందనీయం

**సాయి ప్రవల్లిక ను అభినందించి 1లక్ష రూపాయల చెక్కు అందజేత**

**రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో ఆసియాలో తొలిసారిగా నిర్వహించిన అండర్-23 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2026లో మహిళల 4ఐ400 మీటర్ల రిలే విభాగంలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ క్రీడాకారిణి సాయి ప్రవల్లికను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన సాయి ప్రవల్లిక విజయం ప్రతి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రపంచ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి రావచ్చని ఆమె నిరూపించారని ఆయన కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి ఒలింపిక్స్‌లో పతకం అందించాలనే లక్ష్యంతో శ్రమిస్తున్న సాయి ప్రవల్లికకు ప్రోత్సాహకంగా 2028 ఒలింపిక్స్ శిక్షణ కోసం తన వంతు సహాయంగా రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాయితి ఆశాదీపురెడ్డి అందజేశారు. ఈ సహాయం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, తెలంగాణ యువత ప్రతిభపై తమకున్న విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని, ప్రతిభను గుర్తించి అండగా నిలిస్తే దేశానికి మరిన్ని పతకాలు తీసుకురాగలరని కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. రాబోయే 2028 ఒలింపిక్స్లో కూడా సాయి ప్రవల్లిక భారత త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ వేదికపై మరింత ఎత్తుకు ఎగురవేసి దేశానికి కీర్తి తీసుకురావాలని, ఆమె విజయ ప్రస్థానం మరెందరో యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అప్ర మత్తంగా వ్యవహరించాలి

**ఒక ఓటు తొలగిపోయిన బిఎల్‌ఓ లదే పూర్తి బాధ్యత**

**బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పుట్టా రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న గోలి శ్రీనివాసరెడ్డి, ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, ముఖ్యంగా బీఎల్‌ఓలు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగించేలా, కొత్తగా అర్హత పొందిన వారి పేర్లు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత పాటించాలని, ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్‌ఓ లేదా ఎన్నికల అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రతి అర్హుడి ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు జంగిలి నిరంజన్, అంజి మాస్టర్, పోలె అశోక్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు నాయక్, శుక్రు నాయక్, విజయ్ గౌడ్, గోరటి కొండలు, తదితరులున్నారు.



# పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కు మంత్రి హోదా...

**జీవో జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి రూరల్:**



ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకు రాష్ట్ర మంత్రి హోదాను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ మేరకు జి, ఓ, ఆర్ ,టి . నెం 1064 నో విడుదల చేసింది. ప్రభుత్వ విఫ్ లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతకుంట విజయ రమణారావుతో పాటు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరేశములకు కూడా రాష్ట్ర మంత్రి హోదాను ప్రభుత్వం కల్పించింది. ఉత్తర్వుల ప్రకారం స్టేట్ వారెంట్ ఆఫ్ ప్రెసిడెన్స్ లోనీ ఆర్టికల్ 18 ప్రకారం రాష్ట్ర మంత్రి హోదాకు సంబంధించిన అధికారిక ప్రోటాకాళు ,, మర్యాదలు వీరికి వర్తించనున్నాయి. ప్రభుత్వ విప్ గా శాసనసభలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు సమస్యల పరిష్కారం నియోజకవర్గ అభివృద్ధికి చింతకుంట విజయ రమణారావు సమర్థవంతంగా కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ హోదాను ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. విజయ రమణారావు రాష్ట్ర మంత్రి హోదా లభించడం పట్ల పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చిందన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటా




**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం లోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భూషపాకుల రామకృష్ణ ఇటీవల శాస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి రామకృష్ణను పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆయన రామకృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. అవసరమైన ప్రతి విషయంలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వట్టెపు బాలయ్య, సింగం విజయ్ గౌడ్, మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్, మార్చాల సర్పంచ్ కృష్ణ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు కిషోర్, పాండు, నరేష్, రమేష్, ప్రవీణ్, గణేష్, బాలరాజ్, తిరుపతి రెడ్డి, శంకర్, అశోక్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి కేజీబీవీ పాఠశాలలో సంచలన దృశ్యాలు





**విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలో పరిపాలనా నిర్వహణలో సంచనల దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. పలు అవకతవకలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు విధి నిర్వహణ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కునుకు తీస్తున్నారని, హాజరు రిజిస్టర్‌లో విద్యార్థుల పేర్లను ఉపాధ్యాయులే నమోదు చేయాల్సి ఉండగా విద్యార్థుల చేతనే రాయిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా, పాఠశాల పరిశుభ్రత బాధ్యతలను సిబ్బంది నిర్వహించాల్సి ఉండగా విద్యార్థులతోనే పారిశుధ్య కార్యక్రమాలు చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇది విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ప్రవేశాల రిజిస్టర్ (అడ్మిషన్ రిజిస్టర్) నిర్వహణలోనూ లోపాలు ఉన్నాయని, ఉపాధ్యాయుల రాకపోకల నమోదు పుస్తకం (టీచర్స్ మూవ్‌మెంట్ రిజిస్టర్) సక్రమంగా నిర్వహించడం లేదని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు, పాఠశాల పరిపాలనా వ్యవహారాల్లో అధికారిక హోదా లేని వ్యక్తులు జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సంబంధిత ఉద్యోగి భర్త పాఠశాల వ్యవహారాల్లో ప్రమేయం చూపుతున్నారన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆరోపణలపై జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఆరోపణల్లో నిజా నిజాలు తేలిన పక్షంలో బాధ్యులపై జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారి వెంటనే జోక్యం చేసుకొని శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రపంచ మానవాళి సుఖశాంతుల కోసం విశ్వశాంతి మహాయాగం

యాగ ఫలంతో సమృద్ధిగా వర్షాలు.....
రైతులందరూ సుభిక్షంగా జీవించాలి
తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తిలో జరుగుతున్న అయుత చండీయాగంలో ఆయన పాల్గొన్నారు. కృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆదిత్య స్వరూపానంద స్వామిప్రపంచ మానవాళి సుఖశాంతులు, దేశంలో సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా జీవించాలని సంకల్పంతో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ కాలచక్ర 91వ విశ్వశాంతి మహాయాగం ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ మైదానంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న అయుత చండీ -- అతిరుద్ర మహాయాగం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజస్తంభ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యాగశాలను సందర్శించి వేదపండితుల నుంచి ఆశీర్వాదం పొందారు.

వర్షాభావం తొలగి రైతు ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలి ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరెడ్డిఅన్నారు. ప్రస్తుతం రాష్ట్రంతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్రంగా కలవరపెడుతున్నాయని అన్నారు. రైతు పండించిన పంట దేశానికి అన్నం పెడుతుందని, అలాంటి రైతు ఇబ్బందుల్లో ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబంలో సంతోషం, ప్రతి ఇంటిలో సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.ప్రపంచ శాంతికి భారతీయ సంస్కృతి దిక్సూచి

భారతీయ సనాతన ధర్మంలో యాగాలు, యజ్ఞాలకు విశిష్ట స్థానం ఉందని గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రపంచ శాంతి, ప్రకృతి సమతుల్యత, మానవాళి సంక్షేమం కోసం నిర్వహించే ఇటువంటి మహాయాగాలు సమాజానికి సానుకూల శక్తిని అందిస్తాయని పేర్కొన్నారు. మత, కుల భేదాలకు అతీతంగా ప్రజలంతా ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని శాంతి, సామరస్యాల కోసం ప్రార్థించడం అభినందనీయమని అన్నారు.

**ఆగస్టు 3 వరకు యాగాలు**

ఈ సందర్భంగా శ్రీశ్రీ కృష్ణ చైతన్య పరిశుద్ధానంద స్వామి మాట్లాడుతూ విశ్వశాంతి, లోకకల్యాణం కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగం ఫలితం ప్రపంచ ప్రజలందరికీ అందుతుందని తెలిపారు. ఆగస్టు 3 వరకు వివిధ హోమాలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

అంగరంగ వైభవంగా యాగ మహోత్సవంయాగ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా కొనసాగింది. మంగళవారం శ్రీ ఆంజనేయ మన్యు పాశుపత హోమం, చండీ హోమం, నవగ్రహ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అభయాంజనేయ స్వామివారికి లక్ష తమలపాకుల అర్చన, సింధూర అర్చన ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణాలు భక్తిశ్రద్ధలతో సాగగా, రాత్రి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. మహిళలు, యువత, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగ కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరు రమేష్‌బాబు,రైస్ మిల్ అసోసియేషన్ నియోజక వర్గ అధ్యక్షుడు బీచని బాలకృష్ణ, పోలా సురేందర్, మదన మురళి,జూలూరు ప్రకాష్, రాజేందర్, కల్మిచర్ల గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వట్టెపు బాలయ్య,సింగం విజయ్ గౌడ్,మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్, మార్చర్ల సర్పంచ్ కృష్ణ రెడ్డి,వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు కిషోర్, పాండు,నరేష్, రమేష్,ప్రవీణ్, గణేష్,బాలరాజ్,తిరుపతి రెడ్డి,శంకర్, అశోక్,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వేదపండితులు, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అమెరికాలో జరిగే ఆటా - 2026 వేడుకలకు ఎంపిక కావడం మరిచిపోలేని అనుభూతి

మాజీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ
అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహా రెడ్డికి ఆహ్వానం

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)




అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాస భారతీయులు 37 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో సేవే పరమావధిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ సొంత గడ్డపై వారికున్న మమకారాన్ని చాటుతున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా 2019 వ సంవత్సరంలో ఆటా - 2020 వేడుకలకు ప్రీమియర్ స్పాన్సర్ గా కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి వ్యవహరించి ప్రవాస భారతీయుడు,అమెరికా తెలుగు సంఘం ప్రతినిధి కిషోర్ గూడూరు ద్వారా మండలములో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. 2019,2021,2023,2025 సంవత్సరాలలో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో, ముద్విన్ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు, మంచినీటి సౌకర్యాలు, విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూలు బ్యాగులు,కరోనా సమయంలో కరోనా కిట్లు, నిరుపేదలకు వృత్తిపరమైన పనిముట్లు మరియు ప్రమాదాల నివారణలో పోలీసు వారు వినియోగించే వేగ నియంత్రికలు అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. నవత,యువత, భవిత అనే నినాదంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఆటా వేడుకలలో చురుకైన పాత్ర పోషించిన లక్ష్మీ నర్సింహా రెడ్డికి అమెరికా తెలుగు సంఘం నుండి జులై 31 నుండి ఆగస్టు 2, 2026 తేదీలలో బాల్టిమోర్ (మెరిలాండ్),అమెరికా నగరంలో జరిగే 19వ అమెరికా తెలుగు యూత్ కన్వెన్షన్ కు ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ కిషోర్ గూడూరుల నుండి ఆహ్వానం అందింనట్లు తెలియజేసారు. అమెరికాలో జరిగే ఆటా - 2026 వేడుకలకు ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందని ఇట్టి కార్యక్రమానికి హాజరవుతున్నట్లు లక్ష్మీ నర్సింహా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆంజనేయ స్వామి ఆశీర్వాదం గ్రామ ప్రజల పై ఎల్లప్పుడూ ఉండాలి

సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన
ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతుల



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ బండల గడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తన సతీమణి మాధవి రెడ్డితో కలిసి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నిర్విఘ్నంగా పూర్తికావాలని స్వామివారిని వేడుకున్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆంజనేయ స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థించాను అని తెలిపారు.ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి ఆలయానికి చేరుకున్న సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మన్ గట్ల కేశవరెడ్డి,మార్కెట్ డైరక్టర్ లు డిసీసీ కార్యదర్శి భగవాన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ నరసింహ మూర్తి,మాజీ ఉప సర్పంచ్ అజీజ్ , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసి రెడ్డి ఆధ్వర్యంలో వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ జన్మదిన వేడుకలు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలను గట్టిప్పల పల్లి గ్రామంలో స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాధవి దంపతులు కేకు కట్ చేసి అజీజ్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం ఎస్ ఐ ఆర్ ఇన్చార్జ్ సంధ్యారెడ్డి పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, నాయకులు రఘురాములు, భగవాన్ రెడ్డి ,అంజయ్య గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, డేవిడ్, ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి, రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పై బి ఎల్ ఎ బి ఎల్ ఓ లు సమన్వయంతో పని చేయాలి



ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని గట్టిపల్లపల్లి గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై సూపర్వైజర్లతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష సమావేశం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గట్టిపల్లపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గంలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి 10 మంది బి ఎల్ ఎ లకు నియమించబడిన 27 మంది సూపర్వైజర్లతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రతి సూపర్వైజర్ తమ పరిధిలోని బి ఎల్ ఎ, బి ఎల్ ఓ లతో సమన్వయంతో పనిచేస్తూ, వార్డు పరిధిలోని ప్రతి ఓటరిని ప్రత్యక్షంగా కలవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి నియమించిన మిత్రులతో సమన్వయం చేసుకుని, ఆగస్టు 3వ తేదీలోపు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జిలు అయిల్ శ్రీనివాస్ గౌడ్ , సంధ్యా రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మన్ గట్ల కేశవరెడ్డి,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేల్జాల్ మాజీ ఉప సర్పంచ్ జన్మదిన వేడుకలు




కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలను గ్రామంలోని బస్టాండ్ లో అభిమానులు నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో శలువా తో సన్మానించి, కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ,నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ నిత్యం ప్రజా సేవలో ముందుండే అజీజ్ నిండు నూరేళ్ళు కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి నాయకులు మాజీ ఎంపీటీసీ ఆలయ అర్చకులు శ్రీనివాసమూర్తి, అంజయ్య గౌడ్, అంబాజీ, అశోక్ బాబు,వెంకట్ రెడ్డి, నర్సింలు, కృష్ణయ్య గౌడ్, ఎం.డి యూసుఫ్, దశరతం, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, మాదాయ పల్లి గ్రామ ఉపసర్పంచ్ చిలుకం ఆంజనేయులు. జనార్దన్ రెడ్డి,వద్దే రాజు, పులిజాల విష్ణు, ఎల్.రామకృష్ణ, కే రాజు, ఎల్.రమేష్, ఆఫ్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మంథని ఇన్చార్జి నియామకం

అగ్నిధార న్యూస్ కమన్పూర్



పెద్దపల్లి జిల్లాలో మంగళవారం నిర్వహించిన నూతన జిల్లా కమిటీ సమావేశంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ మంథని నియోజకవర్గ ఇంచార్జిగా లక్కాకుల మధుకర్ నియమిస్తూ, మున్నూరు కాపు సంఘం తెలంగాణ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గంగుల రాజేంద్ర ప్రసాద్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు భూతం రాజేష్ పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి గంప వంశీకృష్ణ కులబంధువులు తోట రాజ్ కుమార్ గంగుల రాంప్రసాద్, గుంటుకు అంజనీ ప్రసాద్, గంగుల మారుతీ, ఎలువక రాకేష్, గంగుల నితిన్ రాజ్, రాజ, మైదాం వినయ్, గంగుల రాజు, ఎలువక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధితో పాటు గ్రామ దేవతల ఆలయ అభివృద్ధికి చేయూత

**6 లక్షల రూపాయల సొంత డబ్బు తో పోచమ్మ దేవాలయ నిర్మాణం గతంలో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ గుడి నిర్మాణాన్ని స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత సర్పంచ్ ఎన్నికలో ప్రజలకు ఈచ్చిన హామీ మేరకు గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి తన సొంత డబ్బు సుమారు 6 లక్షల రూపాయల ఖర్చుతో దేవాలయ నిర్మాణాశీ చేపట్టడం జరుగుతుంది అని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు పడకల్ గ్రామ ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతానని అన్నారు.అమ్మ వారి దేవాలయ నిర్మాణం తన బాధ్యత గా భావించి ముందుకు రావడం జరిగింది అన్నారు.6 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న గుడి పటిష్టమైన పునాదులతో అందమైన గోపురం భక్తులు సేద తీరడానికి విశాల మైన ప్రాంగణం ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నవి అని త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేసి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు సర్పంచ్ ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం శ్రీ పోచమ్మ దేవాలయ నిర్మాణం చేయిస్తున్న సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కుటుంబం పై అమ్మ వారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని వారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# మొక్కజొన్న పంట సాగుపై అవగాహన మరియు ఇన్‌పుట్‌ల పంపిణీ కార్యక్రమం

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ మండలం దేశంలో మొక్కజొన్న ప్రస్తుతం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన వాణిజ్య పంటగా అవతరించింది. మొక్కజొన్నను ఇథనాల్ తయారీలో వినియోగించి, ఆ ఇథనాల్‌ను పెట్రోల్‌తో కలపడం జరుగుతోంది. అలాగే పౌల్ట్రీ పరిశ్రమకు కూడా మొక్కజొన్న ప్రధాన మేత పంటగా ఉపయోగపడుతోంది. కేంద్ర ప్రభుత్వం, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ 2030 నాటికి దేశంలో 30శాతం ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించి, మొక్కజొన్న ఉత్పత్తిని పెంచేందుకు కట్టుబడి ఉంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఐసీఆర్ ఆధ్వర్యంలోని భారతీయ మొక్కజొన్న పరిశోధన సంస్థ ఐసీఆర్ – ఇఇమార్ మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ పరిశ్రమల పరిసర క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో రైతులకు మెరుగైన మొక్కజొన్న రకాలు ఉత్తమ సాగు యాజమాన్య పద్ధతులను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో “ఇథనాల్ పరిశ్రమల క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో మొక్కజొన్న ఉత్పత్తి పెంపుదల ఎన్హాన్స్మెంట్ అఫ్ మెయిజ్ ప్రొడక్షన్ ఇన్ క్యాచ్మెంట్ ఏరియాస్ అఫ్ ఇతనోల్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టు కింద 2026 జూలై 21న తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం లోని అలీరాజ్ పేట్ గ్రామంలో అవగాహన మరియు ఇన్‌పుట్‌ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నిక్ 6802 డీకేక్ 9144 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను 25 ఎకరాలకు సరిపడా పంపిణీ చేశారు. అదేవిధంగా జీవ ఎరువులు, బయో జింక్ బయో జన్ బయో అంపక్ 100 మి.లీ కలుపు నివారణ మందు కార్లోస్ ఎక్స్ ట్రా , అలాగే పురుగు నివారణ మందు స్పినెతోరం ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మొక్కజొన్న సాగులో అనుసరించాల్సిన ఉత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, పంట సంరక్షణ, అధిక దిగుబడులు సాధించే సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ ఉత్పత్తి ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం, మొక్కజొన్న నుంచి ఇథనాల్ ఉత్పత్తి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు, దేశానికి కలిగే ఆర్థిక పర్యావరణ లాభాల గురించి వివరంగా తెలియజేశారు. మొక్కజొన్న ఆధారిత ఇథనాల్‌ను పెట్రోల్‌తో కలపడం వల్ల హరిత గృహ వాయువుల గ్రీనహౌజ్ గ్యాస్ – ఘగ్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయని, శిలాజ ఇంధనాలతో పోలిస్తే గాలిలో కలుషిత కణాలు తక్కువగా విడుదలవుతాయని, ఇది జీవవిలీన బైయోడేగ్రాడబుల్ లక్షణాలు కలిగి ఉండి తక్కువ విషపూరితమైన ఇంధనమని వివరించారు. అదేవిధంగా దేశం విదేశాల నుంచి ఇంధన దిగుమతులపై వెచ్చించే వ్యయాన్ని కూడా గణనీయంగా తగ్గించడంలో మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఈ ప్రాజెక్టు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోని 78 జిల్లాల్లో విజయవంతంగా అమలులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను అవలంబించి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించడం, అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్‌లను పంపిణీ చేయడం మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం. అనంతరం రైతులు మార్కెట్‌లో మొక్కజొన్న కొనుగోలు, మొక్కజొన్న సాగు, పంట యాజమాన్య పద్ధతులు, జీవ ఎరువులు, కలుపు నివారణ మందులు పురుగు నివారణ మందుల వినియోగంపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు నిరంతర సాంకేతిక సహకారం అందిస్తామని శాస్త్రవేత్తలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మొక్కజొన్న సాగుపై విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్ ఇఇమార్ –వింటర్ నర్సరీ సెంటర్ ఇన్‌చార్జ్ ప్రధాన శాస్త్రవేత్త డా. ఎన్. సునీల్, ఐసీఆర్ –ఇఇమార్ లూధియానా, క్యాచ్‌మెంట్ ఏరియా ప్రాజెక్ట్‌కు చెందిన యంగ్ ప్రొఫెషనల్–ఎల్ ఎం. కిశోర్ కుమార్, పయనీర్ కంపెనీ సిద్ధిపేట టెరిటరీ సేల్స్ మేనేజర్ టీ ఎస్ ఎం చిరంజీవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఎం ఎ వో వసంత్ రావు, సర్పంచ్ శ్రీ ఎల్లేష్ , వ్యవసాయ విస్తీర్ణ అధికారి శరణ్య, 30 మందికి పైగా రైతులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పీజేతయూ కు చెందిన బి.ఎస్‌సి.అగ్రికల్చర్ కృషి అనుభవ విద్యార్థులు చురుకుగా తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా అర్హులకే పి ఎం ఏ వై ఇందిరమ్మ ఇళ్లు' ఇవ్వాలి

**గండీడ్ మండల బిజెపి నాయకుల డిమాండ్**

అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్/గండీడ్:

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలో ప్రస్తుతం జరుగుతున్న హౌసింగ్ సర్వేలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, అర్హులైన నిరుపేదలందరికీ అత్యంత పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని బిజెపి మండల అధ్యక్షులు కె. విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు ఘాటుగా డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజున మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో హౌసింగ్ ఏఈ కి, అలాగే స్థానిక ఎమ్మార్వో మల్లికార్జున్ రావు కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మొదటి విడతలో ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికే ప్రాధాన్యత ఇచ్చారు కాంగ్రెస్ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం అసలైన పేదలకు తీవ్ర అన్యాయం చేశారని, కేవలం వారి పార్టీ కార్యకర్తలకే ఇళ్లు కట్టబెట్టుకున్నారని మండిపడ్డారు.



కేంద్ర ప్రభుత్వం పేదల కోసం పంపుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( పి ఎం ఏ వై) నిధులు దుర్వినియోగం కాకుండా అధికారులు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఫేస్–2 (పి హెచ్ ఏ ఎస్ ఈ –2) సర్వే నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగకపోతే, అర్హులైన నిరుపేదల తరఫున క్షేత్రస్థాయిలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని అధికారులను మరియు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. మండల ప్రధాన కార్యదర్శి మల్కయ్య, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, బద్రి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాములు,మరియు ఎక్స్ ఎంపిటిసి వెంకటేష్ ,మండల బిజెపి నాయకులు వెంకట్, యాదగిరి,గంగ్య నాయక్,కృష్ణయ్య, పవన్ ,గణేష్, శివ, గోపాల్ పటేల్,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు ,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తలకిండ పల్లి లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



కేకు కట్ చేసిన తలకొండపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రతిపక్ష నేత మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచి సుదీర్ఘ రాజకీయం అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించి నా కర్గే సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ ఛైర్మన్ యాట గీత నరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్, గూడూరి భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు, పి ఎస్ సి చైర్మన్ గట్ల కేశవరెడ్డి,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,మహిళా సంఘం అధ్యక్షురాలు, రమాదేవి, మార్కెట్ డైరెక్టర్లు అంజయ్య, అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పయవుల రమేష్, మాజీ ఎంపిటిసి జోగు రమేష్, రాములు, డేవిడ్, తిరుపతయ్య,అవాంఛ నరసింహ రాజు రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్, మీసేవ మల్లేష్ పోతుగంటి గణేష్,పుట్ట పాండు, కటిక వెంకటేష్, పోతుగంటి సురేష్, శ్రీను, మైసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బి జి వెంకటాపూర్ లో ఎల్ ని వో పై ప్రత్యేక గ్రామ సభ



**సర్పంచ్ చెక్కల పరమేశ్వర్**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వెల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం వెంకటాపూర్ బి.జి గ్రామంలో ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేక గ్రామసభ వెంకటాపూర్ బి.జి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ అధ్యక్షతన ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడం, వర్షాలు ఆలస్యంగా కురవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉండటంతో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాల గురించి విస్తృతంగా చర్చించారు. రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాల్సిన అవసరాన్ని గ్రామసభలో వివరించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా, తక్కువ నీటితో పెరిగే ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, పెసర, మినుము, కందులు, శనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని, పత్తి సాగులో తక్కువ కాలవ్యవధి గల విత్తనాలను ఎంచుకోవాలని తెలిపారు. పొలాల్లో నేల తేమను కాపాడేందుకు గట్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు చెరువులు, ఫార్మ్ పాండ్లు నిర్మించడం, డ్రిప్ స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను వినియోగించడం వల్ల రైతులు ప్రయోజనం పొందుతారని వివరించారు. వ్యవసాయ శాఖ సూచించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. సేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండటంతో పాటు పశుగ్రాస పంటలను కూడా కొంత మేర సాగు చేయడం మంచిదని గ్రామసభలో తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ చెక్కల పరమేశ్వర్ మాట్లాడుతూ, “ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి. తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ఎంచుకొని, నీటి సంరక్షణ చర్యలు చేపడితే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శ్రీనివాస్ శర్మ, ఉప సర్పంచ్ బాబు, వి.బి.జి. రామ్, జి.టి.ఏ. నవీన్, ఐకేపీ సీసీ బాబు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఎన్‌ఎం సుజాత, జీపీఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ హెల్పర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ, ఆశా వర్కర్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి. యువకుడికి తీవ్ర గాయాలు

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:



గండీడ్ మండల పరిధిలోని గొల్లగడ్డ గేట్ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కపులాపూర్ గ్రామానికి చెందిన మాలికాడి బుగ్గమ్మ, అశోక్ మంగళవారం ఉదయం సుమారు 7:15 గంటలకు కోసిగి నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో గొల్లగడ్డ గేటు వద్ద వెనుక నుంచి వచ్చిన షిఫ్ట్ డిజైర్ కారు (రిజిస్ట్రేషన్ నం. ు+ 38 ు 1707) అతివేగంగా వచ్చి వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోగా తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి వారిని చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలో మాలికాడి బుగ్గమ్మ గాయాల తీవ్రతకు తాళలేక మృతి చెందింది. అశోక్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌గా మద్దూరు మండలం దోరేపల్లి గ్రామానికి చెందిన ఇరారం శ్రీను ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మృతురాలి మేనల్లుడు మాలికాడి రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతోంది.

బుధవారం 22 జూలై 2026
అగ్నిధార

# బి జి వెంకటాపూర్ లో ఎల్ ని వో పై ప్రత్యేక గ్రామ సభ

**సర్పంచ్ చెక్కల పరమేశ్వర్**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా



గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం వెంకటాపూర్ బి.జి గ్రామంలో ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేక గ్రామసభ వెంకటాపూర్ బి.జి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం గ్రామ సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ అధ్యక్షతన ఎల్ నినో ప్రభావంపై ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడం, వర్షాలు ఆలస్యంగా కురవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉండటంతో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాల గురించి విస్తృతంగా చర్చించారు. రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయాల్సిన అవసరాన్ని గ్రామసభలో వివరించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా, తక్కువ నీటితో పెరిగే ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, పెసర, మినుము, కందులు, శనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగు విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని, పత్తి సాగులో తక్కువ కాలవ్యవధి గల విత్తనాలను ఎంచుకోవాలని తెలిపారు. పొలాల్లో నేల తేమను కాపాడేందుకు గట్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు చెరువులు, ఫార్మ్ పాండ్లు నిర్మించడం, డ్రిప్ స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు పద్ధతులను వినియోగించడం వల్ల రైతులు ప్రయోజనం పొందుతారని వివరించారు. వ్యవసాయ శాఖ సూచించిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని, పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. సేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండటంతో పాటు పశుగ్రాస పంటలను కూడా కొంత మేర సాగు చేయడం మంచిదని గ్రామసభలో తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ చెక్కల పరమేశ్వర్ మాట్లాడుతూ, "ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి. తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ఎంచుకొని, నీటి సంరక్షణ చర్యలు చేపడితే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శ్రీనివాస్ శర్మ, ఉప సర్పంచ్ బాబు, వి.బి.జి. రామ్, జి.టి.ఏ. నవీన్, ఐకేపీ సీసీ బాబు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏఎన్ఎం సుజాత, జీపీఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ హెల్పర్ సుజాత, అంగన్వాడీ టీచర్ మంగమ్మ, ఆశా వర్కర్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శీతలా భవాని వేడుకలు

**పాల్గొన్న మాజీ జడ్పీటీసీ గంట అక్షిత రాములు యాదవ్.**

**ఓదెల మండలం లంబాడి తండాలో ఘనంగా వేడుకలు**

అగ్నిధారన్యూస్ ఓదెల// పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లంబాడి తండాలో మంగళవారం శీతలా భవాని పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, జరిగాయి. గిరిజనుల ఆరాధ్య దైవమైన శీతలా భవాని మాతకు తండా వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఓదెల మండలం మాజీ జడ్పీటీసీ గంట అక్షిత రాములు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీకి తండావాసులు గిరిజనులు తమ సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శీతలా భవాని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గంట అక్షిత రాములు యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు, తండా వాసులు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు.



**తండా వాసులతో మమేకం**

గిరిజన సాంప్రదాయ నృత్యాలు, సంబరాల్లో స్వయంగా పాల్గొని తండా వాసుల్లో ఉత్సాహం నింపారు. వారితో ముచ్చటించి, వారి కులదైవ పండుగ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవని కొనియాడారు, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సంబరాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, తండా పెద్దలు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సువర్ణ వనమాల అమ్మకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నివాళి



**మంథనిలో అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**

అగ్నిధార న్యూస్,(మంథని):

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అత్తమ్మ, దివంగత మాజీ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీపాదరావు సోదరి, మంథని మాజీ సర్పంచ్ స్వర్గీయ సువర్ణ వనమాల (91) మృతికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం మంథనిలోని ఆమె నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సువర్ణ వనమాల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆల్ఫోర్ నరేందర్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీను బాబు, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు

## ఆగస్టు 30లోగా అన్ని గురుకుల విద్యాసంస్థల తనిఖీలు పూర్తి చేయాలి

**ప్రతి ఆర్సీవో వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, కళల్లోనూ ప్రతిభను పెంపొందించాలి**

**సంక్షేమ గురుకుల విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నందిశా నిర్దేశం**

**హైదరాబాద్** : మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (ఓఏఖుఃఅచిఖీఇమా) పరిధిలోని అన్ని గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30లోగా పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం . బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. గురుకుల విద్యాసంస్థల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా అధికారులు పనిచేయాలని,ప్రతి రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (ఖీఅూ) వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను సందర్శించాలని ఆదేశించారు

## నీట్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి బర్తరఫ్ చేయాలి

**గోదావరిఖనిలో ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం**

**సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

నీట్ పరీక్షల వ్యవహారంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం గోదావరిఖని గాంధీ చౌరస్తాలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు ఈ. నరేష్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పత్రం లీకేజీ వ్యవహారంతో దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. పరీక్ష కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి, సంవత్సరాల తరబడి కష్టపడి సిద్ధమైన విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. నీట్ వ్యవహారం కారణంగా పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, దీనికి కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని అన్నారు. విద్యార్థి, యువజన సంఘాలు దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై లాఠీచార్జి చేయడం, భాష్పవాయు గోళాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని ఆరోపించారు. నీట్ వ్యవహారంలో జరిగిన పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే, నీట్ వ్యవహారంతో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు ఈదునూరి రామకృష్ణ, ఐ. రాజేశం, జీ. మల్లేశం, పుట్టపాక స్వామి, ఎం. దుర్గయ్య, ఎస్. రాజన్న, ఎం. కొమరయ్య, ఎడ్ల రవికుమార్, పోగుల శేఖర్, కే. పద్మ, శ్రీజ, కే. రజిత, ఏ. స్వప్న, కే. ఓదెమ్మ, ఎస్. సప్న, ఓ. సంధ్య, చింతల శేఖర్, యు. ప్రభాకర్, సాయికుమార్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో స్టాంప్ పేపర్ల అక్రమ విక్రయాలపై విచారణకు కలెక్టర్ ఆదేశాలు

అగ్నిధార న్యూస్,( రామగుండం):

గోదావరిఖనిలో నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్లను నిర్ణీత ధరల కంటే అధికంగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు), పెద్దపల్లికి ఆదేశాలు జారీ చేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ తెలిపారు. మే 7న జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదులో గోదావరిఖనిలో నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్లను నిర్ణీత ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ఇది ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేసే చర్యగా పేర్కొన్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ జూన్ 29న జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాసి, ఫిర్యాదులోని ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. అలాగే చేపట్టిన చర్యల వివరాలను ఏడు రోజుల్లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నివేదించాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్దెల దినేష్ మాట్లాడుతూ, స్టాంప్ పేపర్లను అధిక ధరలకు విక్రయించడం చట్టవిరుద్ధమని, ప్రజలను దోచుకునే ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విచారణను పారదర్శకంగా నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అలిరాజపేట గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ

**మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రెడ్డి**

**గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ జగదేవ్‌పూర్ మండలంలోని అలీరాజ్‌పేట్ గ్రామంలో మంగళవారం ఎల్-నినో పరిస్థితులపై రైతుల అవగాహన -- ప్రభుత్వం చేపడుతున్న సంసిద్ధత చర్యలు అనే అంశంపై గ్రామసభ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావం వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్న ముందస్తు కార్యాచరణ, రైతులకు అందుబాటులో ఉంచిన సాంకేతిక సూచనలు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, నీటి సంరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు ప్రభుత్వ సూచనలను పాటించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి, జగదేవ్‌పూర్ వసంతరావు ఎల్-నినో పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ కాంటింజెన్సీ పంటలు పంటల వైవిధ్యీకరణ క్రాప్ డైవర్సిఫికేషన్ యొక్క ప్రాముఖ్యత, అలాగే వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్లు ఫార్మ్ పాండ్స్ నిర్మించుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి అవసరమైన సమయంలో పంటలకు వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కృషి అనుభవ వ్యవసాయ విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, కృషి సఖీలు అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

**ఏ కష్టమొచ్చినా అండగా ఉంటా**

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**కాకా అభిమానులపై దాడులు సహించబోమని హెచ్చరిక**

అగ్నిధార న్యూస్,(పెద్దపల్లి):



కాంగ్రెస్ కార్యకర్తలు, కాకా (జి. వెంకటస్వామి) అభిమానులపై దాడులు, బెదిరింపులు జరిగితే సహించేది లేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, చిల్లర రాజకీయాలకు పాల్పడే వారికి తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన వీడియో సందేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల మంచిర్యాలలో విసాకా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా కాకా అభిమానులపై జరిగిన దాడులు బాధాకరమన్నారు. ఆ ఘటనలో కొందరు నాయకులు, కార్యకర్తలు వ్యవహరించిన తీరును ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు.

**'కాకా ఆశయాలే నా బాట'**

దివంగత జి. వెంకటస్వామి ఆశయాలను నమ్మి దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలే తన బలమని వంశీకృష్ణ పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా కాకా ప్రజలకు చేసిన సేవలను గుర్తించిన ప్రజలే తనను పార్లమెంట్‌కు పంపించారని అన్నారు. కాకా తన అభిమానులకు ఎలా అండగా నిలిచారో, తాను కూడా అదే విధంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలపై దాడులు, బెదిరింపులు లేదా పోలీసు బలప్రయోగాలు జరిగినా చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఏ కష్టమొచ్చినా కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తానని పునరుద్ఘాటించారు.

## ఢిల్లీలో లాఠీచార్జి ప్రజాస్వామ్యంపై దాడి

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా డిమాండ్**

అగ్నిధార న్యూస్, ( రామగుండం):

న్యూఢిల్లీలోని పటేల్ చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, మహిళలు, ప్రజలపై పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు లాఠీచార్జి చేయడాన్ని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా భావిస్తున్నామని పార్టీ పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. మంగళవారం గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. అలాంటి హక్కును కాలరాస్తూ నిరసనకారులపై లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నిరసనల వాస్తవాలను ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టులను అడ్డుకోవడం, మీడియాపై ఆంక్షలు విధించడం కూడా ఆందోళనకర పరిణామమని అన్నారు. లాఠీచార్జికి బాధ్యులైన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన నిరసనకారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని కోరారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయకుండా వారితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, కలువల రాయమల్లు, మార్త రాములు, ఎర్రల సారయ్య, గుండ్ల పోషం, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత నిరసనలపై లాఠీచార్జి ప్రజాస్వామ్యానికి మచ్చ

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్**

అగ్ని ధార న్యూస్,( రామగుండం):

దేశ రాజధాని ఢిల్లీలోని పటేల్ చౌక్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, మహిళలు, సామాజిక సంస్థల ప్రతినిధులపై పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు లాఠీచార్జికి పాల్పడడాన్ని సమతా సైనిక దళ్ (ఎస్ఎస్‌డీ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ఖండించారు. శాంతియుత నిరసనలపై బలప్రయోగం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే హక్కును కల్పించిందని గుర్తు చేశారు. అలాంటి రాజ్యాంగబద్ధమైన హక్కును అణచివేసేందుకు పోలీసులు బలప్రయోగానికి దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు శోచనీయమని విమర్శించారు. నిరసనకారులు, మహిళలు, విద్యార్థులని కూడా చూడకుండా విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం, గాయపడిన వారిపైనా దాడులకు పాల్పడడం మానవ హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించారు. ప్రజల గొంతును అణచివేసే విధానాలు దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు ఏమాత్రం మేలు చేయవని అన్నారు. ఘటనను కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులను అడ్డుకోవడం, జర్నలిస్టుల విధులకు ఆటంకం కల్పించడం కూడా తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. వాస్తవాలు ప్రజలకు చేరకుండా చేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య పారదర్శకతను దెబ్బతీస్తాయని అన్నారు. లాఠీచార్జికి బాధ్యులైన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, గాయపడిన నిరసనకారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అణచివేత కంటే చర్చలే సరైన మార్గమని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న న్యాయబద్ధమైన ఉద్యమాలకు సమతా సైనిక దళ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com